వైభవంగా యాదగిరీశుడి నిత్యోత్సవాలు

యాదగిరిగుట్ట, మే 24 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయంలో నిత్యోత్సవాలు వైభవంగా జరిగాయి. శుక్రవారం తెల్లవారు జామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయం వెలుపలి ప్రాకార మండపంలోని కల్యాణ మండపంలో సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ హవనం జరిపారు. స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా ముస్తాబు చేసి గజవాహన సేవను నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు నిత్య తిరుకల్యాణోత్సవం అత్యంత వైభవంగా సాగింది. సాయంత్రం ఆండాళ్ అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం నేత్రపర్వంగా సాగింది. స్వామివారికి వెండి మొక్కు జోడు సేవ, దర్బార్ సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. వేసవి సెలవుల నేపథ్యంలో ఆలయంలో భక్తుల సందడి నెలకొన్నది. మాఢ వీధులు, క్యూ కాంప్లెక్స్, క్యూలైన్లలో భక్తుల రద్దీ కొనసాగింది. సుమారు 30వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ.48,44,197 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

ఎస్పీఎఫ్ పోలీసుల నిజాయితీ..

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ఎస్పీఎఫ్ పోలీసులు నిజాయితీని చాటుకున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన హైదరాబాద్‌కు చెందిన నిఖిల్ తులం బంగారు గొలుసు పోగొట్టుకున్నాడు. అక్కడే విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ సుబ్రమణ్యం, కానిస్టేబుల్ సోమేశ్ గుర్తించి తిరిగి భక్తుడికి అప్పగించారు.

స్వామివారి సేవలో ఏపీ మాజీ మంత్రులు రోజా, విశ్వరూప్

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి సేవలో ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రులు రోజా, విశ్వరూప్ పాల్గొని తరించారు. శుక్రవారం స్వామివారి కొండపైకి వేర్వేరుగా చేరుకున్న వారు స్వయంభూ పంచనారసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల జోడు సేవలో పాల్గొన్నారు.

స్వామివారి జోడు సేవలో పాల్గొన్న ఏపీ మాజీ మంత్రి రోజా

ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలి

- పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ అనితారామచంద్రన్

చౌటుప్పల్, మే 24 : ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ అనితారామచంద్రన్ అధికారులను ఆదేశించారు. మండలంలోని డి.నాగారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగేతో కలిసి శుక్రవారం ఆమె సందర్శించారు. మూడ్రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి కేంద్రాన్ని మూసివేయాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం వన నర్సరీని పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన తాగునీటి పనులు, మరుగుదొడ్ల పనులను పరిశీలించి జూన్ 2వ రకు పెయింటింగ్‌తో సహా అన్ని పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం మండలంలోని చిన్నకొండూరు గ్రామంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కాంటాలను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇందు కోసం సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ ఎంఏ కృష్ణన్, సివిల్ సప్లయ్ డీఎం గోపీకృష్ణ, డీఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, ఇన్‌చార్జి జిల్లా సహకార అధికారి ప్రవీణ్‌కుమార్, తాసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీఓ సందీప్‌కుమార్, డీఎల్‌పీఓ ప్రతాప్‌నాయక్ పాల్గొన్నారు.

డి.నాగారం ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులతో మాట్లాడుతున్న పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ అనితారామచంద్రన్, చిత్రంలో కలెక్టర్ జెండగే

వ్యవసాయ డీలర్లు రైతులకు సమాచారాన్ని అందించాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే

భువనగిరి కలెక్టరేట్, మే 24 : దేశీ శిక్షణ పొందిన వ్యవసాయ డీలర్లు రైతులకు అవసరమైన సమాచారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో వ్యవసాయం, పశుపోషణ, సెరీకల్చర్, సాంకేతిక నైపుణ్యంపై దేశీ (డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్) శిక్షణ పొందిన 40 మంది డీలర్లకు శిక్షణ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం ముఖ్యమని, మీరు పొందిన శిక్షణతో రైతులకు అవసరమున్న సమాచారాన్ని, సలహాలను అందజేయాలని అన్నారు. విత్తనం, ఎరువుల వినియోగం చట్టాలపై అవగాహన పొందాలని సూచించారు. కార్యక్రమంలో డీఏఓ అనూరాధ, ఏరువాక సైంటిస్ట్ అనిల్, ఆత్మ ఫాసిలేటర్ ఆత్మా రాములు, ఏడీఏలు పద్మావతి, వెంకటేశ్వర్లు, నీలిమ పాల్గొన్నారు.

శిక్షణ పొందిన డీలర్లకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కలెక్టర్ హనుమంతు కె.జెండగే

పైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలి

- అదనపు కలెక్టర్ గంగాధర్

భువనగిరి కలెక్టరేట్, మే 24 : ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేసేలా చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్ అన్నారు. కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో విద్యాశాఖ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజినీర్లతో శుక్రవారం అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 673 ప్రభుత్వ, ఎయిడెడ్, కస్తూర్బా, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన 51,848 మంది విద్యార్థులకు యూనిఫాం స్టిచింగ్ కోసం అన్ని మండల కేంద్రాలకు క్లాత్ పంపించామన్నారు. 541 స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా డ్రెస్సులు కుట్టించి విద్యార్థులకు జూన్ 5లోగా అందించేటట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన మౌలిక సదుపాయాల పనులు త్వరగా పూర్తి చేసి అందించాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గంగాధర్

రెండో రోజు కొనసాగిన స్టాఫ్ నర్సుల ధర్నా

చౌటుప్పల్, మే 24 : పట్టణంలోని ప్రభుత్వ దవాఖాన ఎదుట స్టాఫ్ నర్సులు, హౌజ్ కీపింగ్ కార్మికుల ధర్నా శుక్రవారం రెండో రోజూ కొనసాగింది. ఆసుపత్రిలో ఎఫ్ఎన్ఓగా విధులు నిర్వహిస్తున్న సావిత్ర తమ విధులకు ఆటంకం కలిగిస్తూ మానసికంగా వేధిస్తున్నదని ఆరోపిస్తూ ఈ ధర్నా చేపట్టారు. ఆమెను వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ధర్నాకు ఏఐటీయూసీ నాయకులు మద్దతు తెలిపారు. దవాఖాన ఆర్ఎంఓ రాజగోపాల్ ధర్నా శిబిరం వద్దకు వచ్చి సావిత్రను ఆలేరు దవాఖానకు డిప్యూటేషన్‌పై బదిలీ చేస్తున్నామని ఆర్డర్ కాపీ చూపించడంతో ధర్నా విరమించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్, కార్మికులు ధనమ్మ, కవిత, నాగమణి, రజిని, మహేశ్వరి, మమత, సత్తమ్మ, నాగమణి, స్వప్న, శంకరమ్మ, శైలజ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న స్టాఫ్ నర్సులు, హౌజ్ కీపింగ్ కార్మికులు

ప్రశ్నించే గొంతుక రాకేశ్‌రెడ్డిని మండలికి పంపుదాం

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

గుండాల గ్రామాల ఇన్‌చార్జిల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గెల్లు శ్రీనివాస్

మోటకొండూరు, మే 24 : వరంగల్ – ఖమ్మం – నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక, విద్యావంతుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఆలేరులో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు, శాసనమండలి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి మోటకొండూరు మండల ముఖ్య నాయకులతో శుక్రవారం ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాకేశ్‌రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మండలికి పంపించాలన్నారు. రాకేశ్‌రెడ్డిని గెలిపించుకుంటే ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలపై ప్రశ్నిస్తారని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ గెలుపుతోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పైళ్ల ఇందిరాసత్యనారాయణరెడ్డి, జడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్‌గౌడ్, ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, నాయకులు బీస కృష్ణంరాజు, వెంకటేశ్, పాండు, మధు, స్వామి, మహేశ్, సాయికుమార్ పాల్గొన్నారు.

పట్టభద్రులు వివేకంతో ఆలోచించి ఓటు వేయాలి

గుండాల : పట్టభద్రులు వివేకంతో ఆలోచించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల గ్రామాల ఇన్‌చార్జీలతో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాకేశ్‌రెడ్డి ఉన్నత విద్యావంతుడు, ప్రశ్నించే గొంతుక అన్నారు. శాసన మండలిలో నిరుద్యోగుల సమస్యలపై గళమెత్తే నాయకుడని పేర్కొన్నారు.

విద్యావంతులంతా రాకేశ్‌రెడ్డికి మద్దతు పలుకుతున్నారని, ఆయన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్‌గౌడ్, తుంగ బాలు, గుజ్జ యుగంధర్‌రావు, ఎంపీపీ తాండ్ర అమరావతీశోభన్ బాబు, మండలాధ్యక్షుడు ఎండీ ఖలీల్, నాయకులు పాల్గొన్నారు.

విద్యావంతుడు రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

భువనగిరి అర్బన్, మే 24 : బీఆర్ఎస్ పార్టీ బలపరచిన వరంగల్ – ఖమ్మం – నల్లగొండ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. పట్టణంలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాకేశ్‌రెడ్డి విద్యావంతుడు, బిట్స్ పిలానీలో గోల్డ్ మెడల్ సాధించిన యువకుడు అన్నారు. చదువుకున్న వ్యక్తి చట్టసభల్లో ఉంటే విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాడని తెలిపారు. ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న కళాశాలల ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయిస్తాడని, ప్రభుత్వంతో కొట్లాడి ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయిస్తాడని అన్నారు. నిరుద్యోగ భృతి వచ్చేలా కృషి చేస్తాడని తెలిపారు. రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తే తనకు నెలనెలా వచ్చే జీతం మొత్తం విద్యార్థుల కోసం ఖర్చు పెడుతాడని, కోచింగ్ సెంటర్లలో నిరుద్యోగుల కోసం ఉచిత విద్యను అమలు చేస్తాడని చెప్పారు. పట్టభద్రులు ఆలోచించి రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

భూదాన్ పోచంపల్లి : శివారెడ్డిగూడెంలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వలిగొండ, మే 24 : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ జడ్పీటీసీ మొగుళ్ల శ్రీనివాస్ పట్టభద్రులను కోరారు. మండల కేంద్రంలోని గాయత్రి ఉన్నత పాఠశాలలో పట్టభద్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం నాగారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. పబ్బు వెంకటరమణ, నాగార్జున, అఫ్రోజ్, సత్యనారాయణ, నరేశ్‌రెడ్డి, వెంకటేశం పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల, వాలుతండా, చీకటిమామిడి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు మన్నె శ్రీధర్, ధీరావత్ లింగానాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బ్లాక్‌మెయిల్ చేసి తమ సొంత ప్రయోజనాలు చూసుకొనే వారి మాటలు నమ్మి మోసపోవద్దని, విద్యావంతుడైన రాకేశ్‌రెడ్డిని గెలిపించి రాష్ట్ర అభివృద్ధి సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. నాయకులు జైపాల్‌నాయక్, రాంసింగ్‌నాయక్, రాములు, మహేశ్‌గౌడ్, భరత్ పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం మండలంలోని అనాజీపురం, కూనూరు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు బాత్క అశోక్, పాశం మహేశ్ మాట్లాడుతూ పట్టభద్రులు రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో నాయకులు నీలం వెంకటేశ్, సుదర్శన్, శివ, శరత్, వీరేశ్, రాము, నరేశ్, అభినయ్, కర్ణాకర్, నాగేశ్, శంకర్, మల్లేశ్, సత్తయ్య, మహేందర్, బలరాం పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి మద్దతుగా మండలంలోని శివారెడ్డిగూడెంలో బీఆర్ఎస్ నాయకులు పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సరసాని నర్సిరెడ్డి, నాయకులు పీసర్ల మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్, రమేశ్, లింగారెడ్డి, పాల్గొన్నారు.

రాజాపేట : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రులను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రేగు సిద్దులు, యువజన నాయకుడు రాగీరు కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని మండల కేంద్రంలో బీఆర్ఎస్‌వీ నాయకులు ప్రచారం చేపట్టారు. ఓటు హక్కు కలిగిన పట్టభద్రులను కలిసి విద్యావంతుడైన రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు చుంచు నాగరాజు, యువజన విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దుంప పరశురాములు, గడ్డం సతీశ్‌గౌడ్, కూరెళ్ల అనిల్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలోని సంగ్యాతండా, జేతిరాంతండాలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రశ్నించే గొంతుక రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజేశ్ నాయక్, భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : సంగ్యాతండాలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాజాపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూరు(ఎం)లో పట్టభద్రులను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్‌వీ నాయకులు

బొమ్మలరామారం : మర్యాలలో ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భువనగిరి కలెక్టరేట్ : అనాజీపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వలిగొండలో పట్టభద్రులను ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

- జిల్లాలో 16 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు

భువనగిరి అర్బన్, మే 24 : ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పరీక్షల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 16 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరిగాయి. మొదటి రోజు ఫస్టియర్ పరీక్షకు 1,271 మందికిగానూ 1,172 మంది విద్యార్థులు హాజరయ్యారు. 99 మంది గైర్హాజరయ్యారు. ఇందులో జనరల్ విభాగంలో 946 మందికి 879 మంది హాజరు కాగా, 67 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 325 మందికి 293 మంది విద్యార్థులు హాజరు కాగా, 32 మంది రాలేదు. సెకండియర్ విద్యార్థులు 542 మందికిగానూ 506 మంది హాజరు కాగా, 36 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఇందులో జనరల్ విభాగంలో 420 మందికి 390 మంది హాజరయ్యారు. 30 మంది రాలేదు. ఒకేషనల్ విభాగంలో 172 మందికి 166 మంది హాజరు కాగా, ఆరుగురు గైర్హాజరయ్యారు. ఈ పరీక్షల నిర్వహణను 16 మంది సీఎస్, డీఓలు, ముగ్గురు సభ్యులతో కూడిన ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం, ఇద్దరు సభ్యులతో కూడిన డీఈసీ కమిటీ, ప్రతి కేంద్రానికి ఒక సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు పర్యవేక్షించినట్లు ఇంటర్ నోడల్ ఆఫీసర్ సి.రమణి తెలిపారు.

విద్యార్థుల హాల్‌టికెట్లు పరిశీలిస్తున్న అధ్యాపకులు

రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందించాలి

ఆలేరు రూరల్, మే 24 : రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందించి రుణమాఫీ చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి అన్నారు. ఆలేరులోని న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తానన్న ప్రభుత్వం నేటికీ అమలు చేయకపోవడం విడ్డూరమన్నారు. దొడ్డు రకం ధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు మామిడాల సోమయ్య, కార్యదర్శి కల్లెపు అడవయ్య, నాయకులు సహదేవ్, అమరేందర్‌రెడ్డి, వీరమల్లు, సిద్దేశ్వర్‌రెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మామిడాల భిక్షపతి

లైసెన్స్ డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలి

మోత్కూరు, మే 24 : వానకాలం పంటల సీజన్ ప్రారంభమైందని, రైతులు విత్తనాలను లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దే కొనుగోలు చేయాలని ఏఈఓ ఎం.అశోక్ అన్నారు. మండలంలోని దాచారంలో విత్తన కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో సంచిని పరిశీలించాలని, తప్పకుండా రసీదు తీసుకొని పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని సూచించారు. లూజు విత్తనాలు అమ్మితే తెలియజేయాలన్నారు.

పోచంపల్లిలో రెండు పోలింగ్ బూత్‌లు

భూదాన్ పోచంపల్లి, మే 24 : ఈ నెల 27న నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టణంలో రెండు పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. తాసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 1,966 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని, అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని పోచంపల్లిలో 818, ముక్తాపూర్‌లో 75, రేవణపల్లిలో 48, పిలాయిపల్లిలో 81, జగత్‌పల్లిలో 21, పెద్దగూడెంలో 58, దేశ్‌ముఖిలో 46, సాయినగర్‌లో 11, హైదర్‌పూర్‌లో 12, జలాల్‌పూర్‌లో 42, మెహర్‌నగర్‌లో 25, భీమనపల్లిలో 52, కనుముక్కులలో 32, దంతూరులో 43, జిబ్లక్‌పల్లిలో 46, మెహర్‌నగర్‌లో 26, భీమనపల్లిలో 52, దోతిగూడెంలో 43, అంతమ్మగూడెంలో 27, పెద్దరావులపల్లిలో 45, ధర్మారెడ్డిపల్లిలో 22, వంకమామిడిలో 52, రామలింగంపల్లిలో 13, గౌస్‌కొండలో 24, జూలూరులో 158, ఇంద్రియాలలో 73, శివారెడ్డిగూడెంలో 52, కప్రాయిపల్లి గ్రామంలో 47 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.

వడదెబ్బతో ఒకరు మృతి

రామన్నపేట, మే 24 : మండల కేంద్రానికి చెందిన కాలేరు వీరేశ్ శుక్రవారం వడదెబ్బతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వీరేశం లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం ఉదయం ఒక్కసారిగా అస్వస్థతకు గురికావడంతో ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వేముల వీరేశం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరేశ్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ఎంపీటీసీ ఎండీ రేహాన్, మాజీ సర్పంచ్ ఆకవరపు మధుబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దీన్, నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి : తాసీల్దార్ రవికుమార్

ఆత్మకూరు (ఎం), మే 24 : ఈ నెల 27న జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తాసీల్దార్ రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాల్లో అమర్చిన సీసీ కెమెరాలు, సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 1,563 మంది ఓటర్లు ఉన్నారని, అందులో పురుషులు 998, మహిళలు 565 మంది ఉన్నారని తెలిపారు. పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన 1వ పోలింగ్ కేంద్రమైన క్రమ సంఖ్య 401 గదిలో 781 మంది, 2వ పోలింగ్ బూత్‌లోని 402 గదిలో 782 మంది ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఆత్మకూరు(ఎం)లో పోలింగ్ కేం